# సూర్య

దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 10 | మే | 2024 | పేజీలు : 10




## శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

నేటి నుండి ఈనెల 20 వరకు శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవ వేడుకలు



2 లో

దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వంను కోరుకుంటున్నారు

ఈ సారి ఓరుగల్లులో కమలం వికసించబోతుంది

రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ

# మూడో సారి కూడా ప్రధాని మోడీయే





హనుమకొండ సూర్య ప్రతినిధి/ తొర్రూర్, మే 09 , మేజర్ న్యూస్: మూడో సారి కూడా ప్రధాని మోడీ యేనని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. గురువారం మహబుబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన జనసభలో ముఖ్య అతిథిగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ , వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ లు హాజరైన్నారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ కూడా నరేంద్రమోడీ నాయకత్వంను కొరుకుంటున్నార ని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని పివి నరసింహారావు ను కూడా అవమానించిందని తెలిపారు. ఈ సారి ఓరుగల్లులో కమలం వికసించ బోతుందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అహంకారంతో పని చేస్తుందని ప్రజలు తప్పక బుద్ధి చెప్తారని చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అవినీతితో కూరుకుపోయి అక్రమార్కులకు

మిగతా 2లో..

## స్వేచ్ఛగా , నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

2 లో







8 లో

## కాంగ్రెస్ పార్టీ నాయకుల కారు బోల్తా

సంకటన స్థలంలో మహిళా అధ్యక్షురాలు కీర్తి బాయ్ దుర్మరణం





## పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

2 లో



# మూడో సారి కూడా ప్రధాని మోడీయే

మొదటి పేజీ తరువాయి..

అండగా ఉండే పార్టీ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. తెలంగాణలోబిజేపి పార్టీ అత్యధిక స్థానాలుగెలుచుకుంటున్నాయని అందులో వరంగల్ పార్లమెంట్ ఒకటి అని అన్నారు. తక్కువ సమ యంలో మోడీ వద్ద గుర్తింపు పొందిన వ్యక్తి ఆరూరి రమేష్ అన్నారు. మీ ప్రాంత అభివృద్ధి కోసం మోడీతో మాట్లాడి నిధులు





తెచ్చే వ్యక్తి ఆరూరి రమేష్ అని పేర్కొన్నారు. అనంతరం బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లాడుతూ 5 నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, మార్పు అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెను ఎక్కి న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కొడకండ్ల లో టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు కు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎ మ్మెల్యే వన్నాల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 09, మేజర్ న్యూస్ : శ్రీభద్రకాళి భద్రేశ్వర కల్యాణ బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరిగింది. చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహా నగరంలో స్వయం వ్యక్తమై దర్శంప వచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొండు బంగారమగుచు పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్ర కాళి దేవస్థానంలో ఈ నెల 10 (నేటి ) నుండి 20వ తేది అనగా పది రోజుల పాటు జరిగే శ్రీ భద్రకాళి భద్రేశ్వర కల్యాణ బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరిగింది. ఉదయం 4 గంటలకు అమ్మ వారికి నిత్యాహ్నికం, తదుపరి ఆలయ అర్చకులు బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి పూజ పుణ్యాహవాచనం, నాంది , విడాహవాచనం, బ్రహ్మకూర్చ హోమం, పంచగవ్య ప్రాసన తదితర కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఉభయ దాతలుగా వ్యవహిరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మల్యే దాస్యం వినయ భాస్కర్ , కటకం పెంటయ్య, కొండ దేవయ్య, కనకట్ల రవికుమార్ తదితరలు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం



హనుమకొండ సూర్య ప్రతినిధి మే 9 మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికలలో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల వద్ద చేస్తున్న ఏర్పాట్లను పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గాల ఏఈఆర్వోలు డాక్టర్ కె. నారాయణ, వెంకటేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ అధికారులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను కల్పించాలని ఏఈఆర్ఓలను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి తాగునీరు, భోజన, రవాణా, తదితర ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఈవీఎంల పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల వద్ద కల్పించాల్సిన వివిధ సదుపాయాలను గురించి కలెక్టర్ ఏఈఆర్వోలకు పలు సలహాలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిక

పరకాల ,మే 9 ,మేజర్ న్యూస్,: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణా రెడ్డి, పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు, వైశ్య సంఘ మండల అధ్యక్షులు సూర్యదేవర సదానందం, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బెజ్జంకి కరుణాకర్, ఎల్లంకి రవీందర్, పున్నం చందర్, పున్నం ఆనంద్ తదితరులు బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి ఆరూరి రమేష్ బిజెపి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, కార్యదర్శి ఎర్ర రామన్న, బిజెపి నాయకులు దగ్గు విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛగా , నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం



హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 09, మేజర్ న్యూస్: పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తెలిపారు. గురువారం హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో విధులు నిర్వర్తించే మైక్రో అబ్జర్వర్ల కు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, ఈ నెల 13న జరగె సాధారణ లోకసభ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను అంకితభావంతో నిర్వహిస్తునే పోలింగ్ బృందం తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీం కు తగు సూచనలు చేయవచ్చునని తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసాననే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. మైక్రో ఆబ్జర్వర్ లు నిర్దేశించిన 18 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, అట్టి అంశాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ లకు పి పి టి పట్ల కనీస అవగాహన ఉండాలని, పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన ఫారం ను పూరించి నిర్దిష్ట గడువు లోగా అందజేయడం తో పాటు గుర్తింపు కార్డ్ ప్రతిని జత చేసి అందజేయాలని, ఎన్నికల విదుల తో పాటు కౌంటింగ్ సందర్భం లో కూడా మైక్రో అబ్జార్వర్ ల సేవలను వినియోగించుకుంటామని ఈ సందర్భం గా తెలిపారు.ఈ సందర్భం గా శిక్షకులు మైక్రో ఆబ్జార్వర్ లకు వారు నిర్వర్తించు విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి బాల కృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత నిల్.. అవినీతి ఫుల్.!



### నిర్మాణం జరిగిన నెలకే కంకర తేలుతున్న సీసీ రోడ్డు

### ఏంజి ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.35 లక్షల వెచ్చించి నిర్మాణం

### కాంట్రాక్టర్, పీఆర్ అధికారుల కుమ్మక్కు.

### నాణ్యత ప్రమాణాలు గాలికి

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు.. చర్యలకు డిమాండ్

కాటారం, మే 09,మేజర్ సూర్య న్యూస్: పల్లెలను... పట్టణాలకు ధీటుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వాల లక్ష్యం నీరుగారిపోతుంది. లక్షలు వెచ్చించి చేపట్టిన పనులు బూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నాయి. ఎక్కడైనా సీసీ రోడ్డు నిర్మాణం జరిగిందంటే కొన్నేళ్ల పాటు ఆ రహదారికి ఏలాంటి ఇక్కట్లు ఉండవు. ఎండైనా.. వానైనా సీసీ రోడ్డు చెక్కు చెదరదు. కానీ, కనివిని ఎరగని రీతిలో ఎక్కడా లేని విధంగా.. కాటారం మండలంలోని దామెరకుంటలో చోటు చేసుకున్న సీసీ రోడ్డు వ్యవహారం.. కాంట్రాక్టర్, అధికారుల కుమ్మక్కుకు అద్దంపడుతోంది. రోడ్డు వేసి నెల రోజులు గడవక ముందే కంకర తేలిపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

ఇదీ సంగతి.. కాటారం మండలంలోని దామెరకుంట గ్రామ పంచాయితీ పరిధిలో గల గోదావరికి వెళ్లే మట్టి దారిలో సీసీ రోడ్డు నిర్మాణాకి గత కొన్నేళ్ల నిరీక్షణకు కొత్తగా ఏర్పడిన సర్కారు నుంచి అనుమతి వచ్చింది. నెల రోజుల





కిందట సుమారు ఏం నిధులు రూ. 35 లక్షలు వెచ్చించి పనులు ప్రారంభించి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే, నెల రోజులు గడవక ముందే సిమెంట్ రోడ్డుపై కంకర తేలి, బీటలు వాలిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. సదరు కాంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం మూలంగానే ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు పనుల్లో వాడే సిమెంట్ నాసిరకం సిమెంట్ వాడటంతో పాటు కంకర సైతం సరైన సైజులో లేకపోవడం, పిండిగా ఉంటే కంకర (చిప్స్) వాడినట్లు స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టే క్రమంలో సరైన పద్దతిలో వైబ్రటింగ్, వాటర్ క్యూరింగ్ చేయకపోవడమే ప్రధాన కారణంగా విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

#### అంతా మామూలే..?

రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లేకపోయినా సంబంధిత పీఆర్ అధికారులు మామూలుగానే తీసుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు పనులు జరిగే సమయంలో పంచాయతీరాజ్ అధికారులు చుట్టపు చూపులా వచ్చి వెళ్లారనే అపవాదు ఉంది. కనీసం వర్క్ ఇన్స్పెక్టర్ కూడా పని జరిగే సమయంలో చూసిన దాఖలాలు లేవనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కు కారణంగా లక్షలు వెచ్చించి లక్షణంగా చేపట్టాల్సిన సీసీ రోడ్డు నెల రోజులకే రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొందని స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల తీరు.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో ప్రజాధనం వృథా అయిందనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

## తొర్రూర్ లోని బి.ఆర్.యస్. బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశమైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూరు. మే9 . మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల భారత రాష్ట్ర సమితి బూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులతో తిరుమల గార్డెన్ లో సమావేశమై వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కొరకై అహర్నిశలు కష్టపడి అతనిని అధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ని గెలిపించుకొని పార్లమెంటులో తెలంగాణ వాణి వరంగల్ అభివృద్ధి కొరకు కొట్లాడే డాక్టర్ సుధీర్ కుమార్ ను కారు గుర్తుపై ఓటు వేసి అఖండమెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. పార్టీ ముఖ్య నాయకులు వార్డు అధ్యక్ష కార్యదర్శులు పార్టీకి సుప్రీమ్ అని పార్టీ ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉండి ప్రజల కొరకు పోరాడుతామని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి. సీతారాములు, తొర్రూర్ మాజీ సర్పంచ్ కర్ణే. సోమయ్యా, తొర్రూర్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, చకిలేల మణిరాజ్, బూసాని. ఉప్పలయ్యా, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## స్థాయికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు

**-ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్స్ తనిఖీలు**

**-నిబంధనలు అతిక్రమించిన వాళ్ళకి నోటీసులు**

**-ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్**



కన్నాయిగూడెం, మే 09(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతికుమార్ మరియు కన్నాయిగూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు చేసి నిబంధన విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. అనంతరం ఇరువురు మాట్లాడుతూ అనవసరం స్టెరాయిడ్లను మరియు అధిక మోతాదు యాంటీబయోటిక్ ఇంజక్షన్లను ప్రజలకు విక్రయించరాదని హెచ్చరించారు. ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడన్నారు. ఐవీ ఫ్లూయిడ్స్ మరియు ఇంజక్షన్లు ప్రజలకి పెట్టవద్దని పలువురుని హెచ్చరించారు. అబార్షన్లు, డెలివరీ కేసులకు చికిత్స చేసిన యెడల క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. పాముకాటు, పాయిజన్ కేసులు తమ వద్దకు వచ్చిన యెడల కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ హెల్త్ సూపర్వైజర్ ఖలీల్, హెల్త్ అసిస్టెంట్ ఓం ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు



## బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలంటే బిజెపిని చిత్తుగా ఓడించాలి

### షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్

మహబూబాబాద్, టౌన్, మే 09, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలంటే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ ని ఓడించాలని ప్రధాని మోది రాజ్యాంగాన్ని కూకటి వేళ్లతో పెక్కిలించి వేస్తామనడంతో ప్రజలు భయాందోళనలకు గురై ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో దళిత కులాలు, వెనుకబడిన కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా దళిత కులాలు, వెనుకబడిన వారు ఉన్నారని ఏజెన్సీ రిజర్వేషన్ చట్టంతో అన్యాయం జరుగుతుందని వాపోయారు.బీజేపీ...బీఆర్ఎస్ పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి



పోరిక బలరాం నాయక్ గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నేతలు భీమా నాయక్ రాములు కృపాకర్ పవన్ కళ్యాణ్ ను పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన అధ్యక్షులుగా శ్రీను నాయక్



నెల్లికుదురు మే 9 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని రత్తి రామ్ తండాగ్రామబి ఆర్ ఎస్ అధ్యక్షులుగాగుగులోతు శ్రీను నాయక్ నియామకం.గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోబిఆర్ఎస్ మండల అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి నీయమ్మక పత్రాన్ని అందజేశారు.అనంతరం నూతన అధ్యక్షుడు శీను నాయక్ మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ తండాలోనివాడవాడలో ప్రచార దిశగా గెలుపు కోసం ఆరు నిమిషాలు కష్టపడతానని అన్నారు. నా నియామకానికిసహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్,ప్రధాన కార్యదర్శివెన్నకుల శ్రీనివాస్,బాలాజీ నాయక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్,కాసం వెంకటేశ్వర్ రెడ్డి,భీముడు నాయక్,నల్లనినవీన్ రావ్,ఆకుల జగ్గయ్య,షాంప్ల నాయక్,బొల్లు మురళి,కారం ప్రశాంత్,సెట్ రామ్,బాలాజీ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును వాడుకొనిరాజ్యాంగాన్ని కాపాడుదాం

### బి.ఎస్.పి అభ్యర్థి కోనేటి సుజాత



నెల్లికుదురు మే9మేజర్ న్యూస్(సూర్య) ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని బీఎస్పి కిఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని బిఎస్పి ఎంపీ అభ్యర్థికోనేటి సుజాత అన్నారు.గురువారం మండలంలోని మునిగలవీడు గ్రామంలోగ్రామ పార్టీ అధ్యక్షులు గద్దలనాగరాజు ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి సుజాత ఉపాధిహామీకూలీలతో కలిసివారి పనినిపంచుకొని కూలీలతో మాట్లాడి ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూగతంలో పరిపాలించిన వారందరూవెనకబడిన వర్గాల వారిని పేదలను పట్టించుకోలేదని, రైతులను నిరుద్యోగులను పట్టించుకోకుండాసొంత ఆస్తులు పెంచుకోవడంలో ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు.అట్టడుగు అణగారిన వర్గాలు నిరుపేదలు నిరుద్యోగులు రైతులుప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే,రాజ్యాంగబద్ధమైననియమాలు అమలు కావాలంటే బహుజన సమాజ్ పార్టీని ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,పార్లమెంట్ ఇంచార్జ్ దార్ల శివరాజ్,జిల్లా అధ్యక్షులుఈసంపెల్లి ఉపేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శిఎడ్ల శ్రీను,ఈసీ మెంబర్ తప్పట్లచాణిక్య,వనగాండ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర, సీఐ నరేష్ కుమార్



గణపురం మే 09 మేజర్ న్యూస్ సూర్య:కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పరామర్శించారు. మల్లికార్జున్ గౌడ్ సతీమణి మామిండ్ల లీల బుధవారం అకాల మృతి చెందడంతో ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.



## అమలుకాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత

### బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించే గొంతు ద్వారానే పేదలకు న్యాయం

ఖానాపూర్ మే 09, సూర్య న్యూస్ : ఖానాపురం మండలంలోని అశోక నగర్ గ్రామంలో నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఒడిసిఎంస్ గూగులోతు రామస్వామి నాయక్ స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,అమలు కానీ హామీలను చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అరచేతిలో వైకుంతం చూపిస్తున్నారని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిద్ధి, అలాగే కళ్యాణ లక్ష్మి, తో పాటు తులం బంగారం ఇస్తానని ఒక్కరికైనా ఇచ్చారా అన్నరు. కావున అందరు దీనినీ గమనించి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోరం ఉండి అధికారులు లేక వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం



నెల్లికుదురు మే 9 మేజర్ న్యూస్(సూర్య) ప్రతి మూడుమాసాలకు ఒకసారిఅన్ని శాఖలపైఏర్పాటు చేసే సర్వసభ్య సమావేశం గురువారం ఏర్పాటు చేసినప్పటికి ఫోరంఉండి అధికారులు హాజరుకాక వాయిదాపడిందనిఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావ్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ శాఖ ఏ విధంగాపనులు నిర్వహిస్తుందో ఎన్ని నిధులు కేటాయించాము ఎన్ని నిధులు ఖర్చయ్యాయని,ఇంకా అభివృద్ధి పనులకు ఏమేమి చేకూర్చాలోచర్చించడానికి ఫోరం ఉన్నప్పటికీఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో ప్రజలవద్ద అధికారులుఉండవలసి వచ్చిందనిఅన్నారు.ఎన్నికలుపూర్తయిన వెంటనే మూడు నాలుగు రోజులలోతిరిగి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్,ఎంపీడీవో బాలరాజు,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తినిఅనిల్ ,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రెహమాన్ పాల్గొన్నారు.



# పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపియండి



## ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ కూతురు పల్లవి

ఖానాపూర్ మే 09, సూర్య న్యూస్ : ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మహబూబాద్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు కొరకు జాతీయ ఉపాధి హామీ పథకం పని వద్ద సీతారాం నాయక్ సతీమణి శారదదంపతుల కూతురు పల్లవి కూలీలను కలిసి భారతీయ జనతా పార్టీ పువ్వు గుర్తుకు ఓటు వేయవలసిందిగా అభ్యర్థించినారు.ప్రతి నెల రేషన్ షాపులో బియ్యము ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఉపాధి హామీ పథకం గ్రామపంచాయతీ భవనం రైతు వేదిక వైకుంతధామం డంపింగ్ యార్డ్ వీధిలైట్లు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ నరేంద్ర మోడీని బలపరుస్తూ సీతారాం నాయక్ పువ్వు గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు మండల సీనియర్ నాయకులు లింగ బత్తుల యాక సాయన్న తక్కలపల్లి యాదగిరిరావు అటికే



కుమారస్వామి అల్వాల రవి వర్మ కొడుమాలయాక స్వామి లింగ బత్తుల హరీష్ సంతోష్ హనుమ నాయక్ లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త స్థాయి నుండి జిల్లా అధ్యక్షుడిగా

మంగపేట, మే 9, సూర్య(మేజర్ న్యూస్): నమ్ముకున్న సిద్ధాంతం కోసం పట్టుకున్న జండా విడవకుండా నిత్యం పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ, ఒక చిన్న కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచేలుగా ఏదుగుతూ నేడు అధికార పార్టీ కి జిల్లా అధ్యక్షుడు స్థాయికి చేరుకున్నా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ గారు . ఈ పేరు చెబితే జిల్లాలో తెలియని వ్యక్తి అంటూ ఎవరు ఉండరు మంచితనానికి మారుపేరు అశోకన్న అన్న అని పిలిస్తే హక్కున చేర్చుకొనే గొప్ప మానవతావాధి . రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ఐరెన్ లేడీ అఫ్ తెలంగాణ సీతక్క తో కలిసి ఎన్నో అభివృద్ధి పనులు చేపించడంలో ముందుంటున్నాడు. ప్రజల సమస్యల కోసం ఎంత దూరం అయిన వెళ్ళడానికైనా సిద్ధం అంటూ ప్రజా శ్రేయస్సే నా ఆనందం అంటూ నడుస్తున్నాడు. అధికార పార్టీలో జిల్లా అధ్యక్షుడుగా ఉన్నప్పటికి ఒక సాధారణ కార్యకర్తలా అందరితో సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా కలిసి మెలిసి వుంటూ నాకు పదవులు ముఖ్యం కాదు ప్రజలు, కార్యకర్తలు, నన్ను నమ్ముకున్న నా పార్టీ కుటుంబ సభ్యులే నాకు ముఖ్యం అని చాటిచెబుతున్నాడు. ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామనికి చెందిన శ్రీ పైడాకుల కృష్ణమూర్తి లక్ష్మి దంపతుల తనయుడు. తన తండ్రి కృష్ణ మూర్తి గారు కూడా కాంగ్రెస్ పార్టీ కి సీనియర్ నాయకుడు జనం కోసమే మనం అనే సిద్ధంతన్ని పాటిస్తూ ఆయన బాటలోనే నడుస్తూ తండ్రి ఎత్తుకున్న జెండాను మోస్తూ ప్రజలకు అన్న, తమ్ముడిలా తోడై నిలుస్తున్నాడు. ఆపద వచ్చి అశోక్ అన్న అని పిలిస్తే అక్కున చేర్చుకుని అండగా నిలుస్తున్నాడు. కష్టంలో తోడుగా బాధలో వున్నా కుటుంబానికి ఒక అన్న లా ఒక తమ్ముడిలా కుటుంబనికి పెద్ద కొడుకు గా ఉండి ఓదార్చుచున్నాడు. జిల్లా అధ్యక్షుడుగా ఉండి రాష్ట్రంలో కూడా తన కంటూ ప్రత్యేక గుర్తింపు పొందుతూ సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మెచ్చుకునే స్థాయికి ఎదిగాడు పైడాకుల అశోక్. ప్రతిక్షణం అనునిత్యం ప్రజా సమస్య ల పై అలుపెరుగనిపోరాటం చేస్తూ జనం కోసం మనం అంటూ ప్రేమే లక్ష్యం సేవే మార్గా అనే విధంగా సాధ్యం అయ్యేంత వరకు సాయం చేయాలి అని చాటిచెప్పు ఎక్కడ కష్టం ఉంటే అక్కడ నిలుస్తు ములుగు జిల్లా ప్రజలు నిజమైన అశోక్ చక్రవర్తిగా కనపడుతూ,-ఆపదలో అండగా...బాధలో తోడుగా కష్ట సుకల్లో భాగం అయ్యి ప్రజలకు, కార్యకర్తలు ఎవరికి ఆపద వచ్చిన వెంటనే స్పందించి ఆపద్బాంధవుడిగా అక్కడ ప్రత్యేక్షం అయ్యి అండగా నిలుస్తున్నారు. బాధలో ఉన్న వారికి నేను ఉన్నా అని భరోసా కలిస్తున్నారు. జిల్లాలోని ప్రతీ అధికారితో నిత్యం టచ్ లో ఉండి గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని వెంటనే అవి పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు.







## -ప్రజా నాయకుడిగా పేరు

జిల్లా అధ్యక్షుడు అయిన తక్కువ కాలంలోనే ఎన్నికలు రావడంతో రాత్రి భవళ్ళు పార్టీ గెలుపు కోసం శ్రమించిన గొప్ప నాయకుడు. అంతేకాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రజా నాయకుడిగా జిల్లాలో గొప్ప పేరు ప్రక్యతలు పొందారు.

## -కరోనా సమయంలో అక్కతో కలిసి నడిచి

కరోనా సమయంలో ప్రపంచం అంతటా ఓనికిపోతున్న తరుణంలో ఇంట్లో నుండి బయటకు రాలేని పరిస్థితి లో ఆకలితో ఇబ్బందులు పడుతున్న పేదల కోసం మంత్రి సీతక్కతో కలిసి కొండ కోన వాగు వంక పల్లెపల్లె తిరిగి తనవంతు సాయం చేస్తూ తన ద్వారా ఎందరో ట్రస్ట్ ల నుండి సాయం కోరి పేద పేదల కడుపు నింపాడు. కరోనా పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలకు మాస్కులు, శానిటైజర్లు అందజేశారు. ఎవరు కూడా భయబ్రాంతులకు గురికావొద్దని మేము ఉన్నాం అని ధైర్యం నింపారు.

## -మంత్రి సీతక్క చొరవతో ముందుకు వెళ్తూ

ఐరెన్ లేడీ అఫ్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి చొరవతో ప్రజా సమస్యల పరిష్కరానికి ముందుకు వెళ్తున్నాడు. 24/7 మీకు నేను ఉన్నా అని ప్రజలకు హామీ ఇస్తున్నారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరితో సాన్నిహిత్యంగా ఉంటూ కుటుంబ సభ్యుడిగా మేలుగుతున్నాడు.

## -ఫ్లడ్ వచ్చిన సమయంలో...

ములుగు జిల్లా లోని గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలలో భీకర వర్షాలు రావడం తో ఊర్లకు ఊర్లు మునిగి పోగా ప్రాణ నష్టం కాకుండా తగు జాగ్రత్త లతో అధికారులను సమన్వయము చేసుకుంటూ రెప్పపాటు సమయం వృధా చేయకుండా కార్యకర్తల సాహాయంతో తన వంతు సాయం చేస్తూ నష్టపోయిన వాళ్లకు ఉన్నంతలో ఎవరికీ వారు సాయం చేయాలి అని పిలుపినిచ్చారు. జన నాయకుని పిలుపు తో ఎందరో గొప్ప మనసుతో సహాయకరం అందించారు.





- పేదల కొరకు నిత్యం పాటుపడే అశోకుడు
- ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తున్న ప్రజా నాయకుడు
- అన్న అని వస్తే అండగా ఉంటూ
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ
- పార్టీ కోసం కార్యకర్తల కోసం పాటు పడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్







## -ప్రజల కష్టసుకాల్లో తోడుంటూ

ప్రజల కష్ట సుకాలలో తోడుంటూ ప్రజలకు ప్రేమ అభిమానులు పంచుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# మోసపూరిత కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

### బిఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కవిత

డోర్నకల్ మే 09: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. నిర్వహించిన భారీ 'రోడ్ షో' పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతీ మాలోతు కవిత,మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ గారు రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.

**కవిత ది మచ్చలేని వ్యక్తిత్వం మళ్ళీ గెలిచిచరిత్ర సృష్టిస్తుంది**
**ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**

మన పార్లమెంట్ అభ్యర్థి కవిత ది మచ్చలేని వ్యక్తిత్వం అని, అనునిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకురాలు పార్లమెంట్ నియోజకవర్గం లో అందరికి తలలో నాలుక గా ఉంటూ ప్రతి కుటుంబం యొక్క సోంత మనిషిలా అందరిని ఆదరించే మనస్తత్వం కలిగిన నాయకురాలు అని, అన్ని



విధాలుగా అందుబాటులో ఉండే నేతకు మీరు ఓటు ద్వారా మీ మద్దతు తెలుపాలని డోర్నకల్ ఆడబిడ్డ కవితను పార్లమెంటుకి పంపే బాధ్యత ప్రతిఒక్కరు తీసుకోవాలని రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవిత ప్రజా ఆశీర్వదంతో విజయం సాధిస్తుందని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు.

**మీ ఆడబిడ్డ గా ఆశీర్వదించండి**
**మీ కుటుంబంలో ఒకరిగా ఉంటా**

డోర్నకల్ నియోజకవర్గం తనకు పుట్టినిల్లు అని మీ ఆడబిడ్డ ఆశీర్వదించి, దీవించి పార్లమెంట్ కు పంపించాలని డోర్నకల్ నియోజకవర్గ ప్రతి ఒక్కరికీ



మీ ఆడబిడ్డ చేతులు జోడించి ప్రార్థిస్తున్నాని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన మోసపోరిత హామీలు,అమలుకు నోచుకోని,ఆచరణ సాధ్యం



కాని హామీలతో ప్రజలను మోసం గద్దెనేక్కరని 100 రోజుల పాలనలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని మీ ఓట్లతో కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.రైతులకు రైతు బంధు లేదు,రుణమాఫీ లేదు, మహిళలకు 2500 లేవు,తులం బంగారం లేదు,సంక్షేమ పథాకాల జాడే లేదని కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేస్తే ప్రజల పని గోవిందా... అని మాయ మాటలు చెప్పి మనల్ని నిండా ముంచిన కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు.ఈ నియోజకవర్గ ఆడబిడ్డ గా మీరంతా నన్ను ఆశీర్వదించి ఆదరించి కారు గుర్తు పై ఓటు వేసి పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపించాలని కోరారు. డోర్నకల్ మండల పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ కుడితి మహేందర్ రెడ్డి గారు, ఎంపీపీ బాలు నాయక్ గారు, జిల్లా మాజీ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ గారు, సీనియర్ నాయకులు బిక్షం రెడ్డి గారు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం

### కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళ మండల అధ్యక్షురాలు బుర్ర కవిత



గీసుగొండ మే 9 మేజర్ న్యూస్ సూర్య : 15వ డివిజన్ గొర్రెకుంటలోని అపర్ణబిల్డింగ్స్ లో కాంగ్రెస్ మాజీ మండల మహిళా అధ్యక్షురాలు బుర్ర కవిత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం లో బాగంగా బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర కవిత మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని కోరారు.బీజేపీ,బి. ఆర్.ఎస్ ను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఇండ్ల లావణ్య, మేకల ప్రభావతి, జన్ను మరియ,నిర్మల ,విజయ,వసంత, అనసూయ, తదితరులు పాల్గొన్నారు

### కావ్య గెలుపుకోసం ఇంటింటి ప్రచారం

గీసుగొండ మే9 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ ఆదర్శనగర్ జాన్ పాక లో గ్రామ అధ్యక్షులు రావుల యాదగిరి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రావుల యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నమని, ప్రజలు ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల కష్టాలు తీరాలంటే, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కడియం కావ్య కు అత్యధిక మెజార్టీ ఇచ్చి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండిసలీం , వడ్డే కోటేశ్వర్ ,చింతం శంకర్, యుగంధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన ఆసుపత్రిలో మాత్రమే

# సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలి

### లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### హెచ్చరించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

భూపాలపల్లి రూరల్ మే 09 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ అనుమతులు పొందిన ఆసుపత్రుల్లో మాత్రమే సి సెక్షన్ ఆపరేషన్ నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యం, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో సి సెక్షన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు జరపాలని, ప్రతినెల సి సెక్షన్ ఆడిట్ రిపోరట్స్ అందజేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఎలాంటి ఆస్పత్రుల్లో క్లినిక్స్ నిర్వహించకూడదని, అక్రమంగా అనుమతులేని హాస్పిటల్స్ నిర్వహించిన వారిపై 10వేల నుండి 2 లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని ,చట్టపరమైన కేసు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ప్రతి హాస్పిటల్ లో ఫైర్, పొల్యూషన్, బయో మెడికల్ వేస్టేజ్ సర్టిఫికెట్లు కలిగి



ఉండాలని, హాస్పిటల్ చార్జెస్ లిస్ట్ కన్సల్టెన్సీ డాక్టర్ లిస్ట్ ప్రదర్శించాలని తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్ పోర్టల్ లో విధిగా అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ నమోదు చేయించుకోవాలని అన్నారు. ప్రతి నెల ప్రసావాలు గర్భిణీల వివరాలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు..ఈ సమావేశంలో పిఓ ఎంసీ హెచ్ డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి కే శ్రీదేవి, డి డి ఎం మధు, ప్రభాకర్, ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యం, డేటా ఎంట్రీ ఆపరేటర్ల తదితరులు పాల్గొనారు

# బాలామృతం ద్వారా పిల్లల ఎదుగుదలకు ఉపయోగం

చిట్యాల, మే 9 మేజర్ న్యూస్: అంగన్ వడీ కేంద్రాలలో పంపిణీ చేసే బాలామృతం ద్వారా పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెండవ కేంద్రంలో తల్లుల సమావేశము అంగన్ వాడి టీచర్ భాగ్యమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమా వేశానికి ఐసిడిఎస్ సూపర్ వైజ ర్ జయప్రద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతమును ప్రతి రోజు 100 గ్రాములను రోజుకు రెండు సార్లు వేడి పాలలో లేదా శుభ్రమైన నీటిలో కలిపి తినిపించాలని కోరారు. ఇందులో తొమ్మిది రకాల ఆహార పదార్థాల తో తయారు చేయబడినదిని, ప్రోటీన్స్, ఖనిజ లవణాలు, విటమిన్స్ సమృద్ధిగా ఉండడం వల్ల పిల్లలు శారీరక మానసిక కండరాల అభివృద్ధి కి దోహద పడుతుందన్నారు. అనంతరం బాలింతలు గర్భిణీ స్త్రీలకు బాలామృతం,



కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ భాగ్యమ్మ, అరుణ, మహిళలు పాల్గొన్నారు.

# మధ్యలో వచ్చిన వారు మధ్యలోనే వెళతారు

**పార్టీమారిన వారితోఎలాంటి నష్టం లేదు**

**కేసీఆర్ బొమ్మ ఉండటం వల్ల కళ్యాణ లక్ష్మీ చెక్కుల నిలిపివేత**

**కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నవారే నిజమైన కార్యకర్తలు**

**ఇండ్లు కట్టుకున్న వారికి త్వరలో బిల్లులు ఇప్పిస్తా**

**పార్టీకి నమ్మకద్రోహం చేసిన ఆరూరి, కడియంను ప్రజలు నమ్మరు**

**బి.ఆర్.ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను గెలిపించండి**

**చల్లా ధర్మారెడ్డిమాజీ ఎమ్మెల్యే పరకాల**







గీసుగొండ మే9 మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికలకు నాలుగు రోజుల ముందు పార్టీ మారే నాయకులను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం కొనయమాకుల లోని పిడిఆర్ గార్డెన్ లో పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ హాజరైనారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కుటుంబం కష్టకాలంలో ఉన్నప్పుడు కుటుంబాన్ని వదిలేస్తామా అని ప్రశ్నించారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సిన నాయకులు కొంతమంది వారి స్వలాభం కోసం కాంగ్రెస్ లోకి చేరుతున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ లో అన్ని అనుభవించి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరడంపై ఆపార్టీ నాయకులే వ్యతిరేకిస్తూన్నారని,చీదరించుకుంటున్నారని అయిన వారు పార్టీలోకి వెళ్తున్నారని తెలిపారు.పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న వారే నిజమైన కార్యకర్తలని, వారిని కాపాడుకునే బాధ్యత తనదేనని ధర్మారెడ్డి అన్నారు.గెలుపు ఓటములు రాజకీయంలో సహజమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలలకే విఫలమయ్యాడని, ఇచ్చిన హామీలు సరిగా అమలు చేయడం లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత మొదలైందని ,సర్వే రిపోర్ట్ లు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. తాను కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీ మధ్యలో వచ్చిన వారు మధ్యలోనే పోయారని వారితో ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు మంజూరు చేసిన ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేయడంపై కోర్టుకు వెళ్లాలని, త్వరలోనే ఇల్లు కట్టుకున్నవారందరికీ బిల్లులు ఇప్పిస్తానని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉన్నందున చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వడం లేదని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఒక నెల వృద్ధాప్య పెన్షన్ ద్వారా అందించే 1400 కోట్లు ఎగ్గొట్టడాని ముసలోళ్ళ ఉసురు తీసుకున్నారని విమర్శించారు. క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఎలా ఇస్తాడని,అలా ఇస్తే ఎకరానికి 25000 అదనంగా ఇవ్వాల్సి వస్తుందని 15వేల కోట్లు విడుదల చేయాలని తెలిపారు. రైతు భరోసా సరిగా ఇవ్వట్లేదు బోనస్ ఎలా ఇస్తాడు అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు అని చెప్పి మహిళలు కొట్టుకునేలా చేశాడని ,రైతుబంధు ఆలస్యం జరిగిందని, ఆరోపించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఓడిస్తేనే సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేస్తారని అన్నారు.బీజేపీకి కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక , గతంలో బిఆర్ఎస్ లో ఉన్నవారే బీజేపీ కాంగ్రెస్ నుండి పోటీచేస్తున్నారని అన్నారు.పేదవారికి న్యాయం జరగడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కొన్ని పథకాలతోనే పార్టీకి నష్టం జరిగిందని ఆయన అన్నారు.ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టమని ,ప్రస్తుతం ఆ పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసి ధ్వంసరచన చేస్తుందని విమర్శించారు. పార్టీకి ద్రోహం చేసిన ఆరూరి రమేష్ ,కడియం శ్రీహరిని ప్రజలు నమ్మడం లేదని ,తెలంగాణ ఉద్యమం నుండి తాను పార్టీ లో ఉంటున్నానని, విద్యావంతుడైన తనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి మూడుసార్లు ,ప్రధానమంత్రి మోడీ వరంగల్ వచ్చారని అన్నారు.వరంగల్ కు ఏదైనా ప్రత్యేకంగా ఎలాంటి హామీలు ఇవ్వలేదని ఆరోపించారు .కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు వాగ్దానం ఇచ్చి మోసం చేసిందని ,స్కూటీలు ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ బోగస్ అని అన్నారు అభివృద్ధి లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, ప్రభుత్వం మారితే అన్ని మాయమైతాయా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో బిజెపికి పోటీ చేసే అర్హత లేదని, బిఆర్ఎస్ ను ఓడించినందుకు ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. త్వరలోనే స్టేషన్ ఘన్పూర్ లో ఉప ఎన్నిక వస్తుందని, కడియం శ్రీహరి ఓడిపోవడం ఖాయమని అన్నారు. విద్యావంతుడైన ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీమేజరిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పోలీస్ ధర్మారావ్, కార్పొరేటర్లు గాదె బాబు, మనోహర్ ,సుంకరి మనిషా శివకుమార్, వేణుగోపాల్ రెడ్డి, చింతం సదానందం, బోడకుంట్ల ప్రకాష్ గోలి రాజయ్య, జక్కు మురళి మంద రాజేందర్, సిరుసే శ్రీకాంత్ లెనిన్ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఓబీసీ నాయకులు బిజెపిని గెలిపించడం కోసం

### నిరంతరం కృషి చేయాలి

### బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్





మహబూబాబాద్, టౌన్, మే 09, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో గురువారం ఓబిసి సామాజిక సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ అధిక మెజారిటీతో గెలిపించడానికి ఓబీసీ నాయకులు నిరంతరం కృషి చేయాలన్నారు. దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల నాయకులు అభివృద్ధి చెందుతారని. బీసీ వర్గాలన్నీ ఏకమై భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆత్మీయ సీతారాం నాయక్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ని మళ్లీ ప్రధాని చేయాలని మోడీ కూడా ఓబీసీ వర్గాన్ని చెందిన వాడని అన్నారు. బిజెపితోనే బడుగు బలహీన వర్గాలకు రైతులకు యువతకు మహిళలకు అభివృద్ధి సాధ్యమని జనాభాలో బీసీలు 56% ఉన్నామని మనమే బలమైన వర్గాలమని పునరుద్ఘాటించారు బీసీలంతా ఏకమైతే ఏ శక్తి బీసీలను ఆపలేదని అన్నారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి 13 తారీకు జరిగే ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘాల నాయకులను పెద్దలను ఆయన కోరారు.ఈ సామాజిక సమ్మేళనంలో వివిధ కులాల పెద్దలు నాయకులు ముఖ్యంగా ఓబీసీ మోర్చా శ్రేణులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

---



## బలరాం నాయక్‌ని

# గెలిపించాలి

మంగపేట, మే 9, సూర్య(మేజర్ న్యూస్):కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించాలని మండలంలోని రమనక్కపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు డైరెక్టర్ కోడం బాలకృష్ణ కోరారు. ఈ నేపథ్యంలో గురువారం ఉపాధి హామీ పని వద్ద ప్రచారం కాంగ్రెస్ నాయకులతో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను వారికి వివరించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందారపు లక్ష్మణరావు, గుమ్మల మల్లికార్జున రావు, గుమ్మల రామయ్య, మాటూరి తరుణ్, తోకల రవీందర్, మాటూరి గౌరయ్య, వీర్ల సత్యనారాయణ, మంచెర్ల రాంబాబు, శెట్టిపల్లి సోమరాజు, పత్రి రాజు, మాటూరి సంతోష్, మునిగిల సత్యం, బట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## మోసపూరిత వాగ్దానాలు నమ్మి

# జరిగే అభివృద్ధిని ఆపొద్దు

### గ్రామపార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి



నెల్లికుదురు మే 9 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ బిజెపిచేసే మోసపూరిత వాగ్దానాలునమ్మి వచ్చే అభివృద్ధినిఅడ్డుకోవద్దని గ్రామ పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డిఅన్నారు.గురువారం మండల కేంద్రంలోనివస్త్రాం తండా,దుర్గ భవాని తండాలలోబిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కొరకై ప్రచారాన్ని నిర్వహించి,ఉపాధి హామీకూలీలతో గడచిన తొమ్మిది సంవత్సరాల లోబారాస ప్రభుత్వం చేసిన అభివృద్ధిని అందించిన సంక్షేమ పథకాలనుఒకసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు.భారస ప్రభుత్వం గెలిచేలా ఎంపీ అభ్యర్థి మాలోతు కవితకుఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యసంరమేష్, బాలాజీ నాయక్,కాసంవెంకటేశ్వర రెడ్డి,బిక్కు నాయక్,మాన్సింగ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రునాయక్,హనుమంతు,తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల కారు బోల్తా

### సంకటన స్థలంలో మహిళా అధ్యక్షురాలు కీర్తి బాయ్ దుర్మరణం



భూపాలపల్లి రూరల్ (మహాముత్తారం) మే 09 మేజర్ న్యూస్ సూర్య: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల కారు బోల్తా పడింది. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు మద్దతుగా ప్రచారం నిర్వహించడానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల కారు ప్రమాదానికి గురైంది. గురువారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం నుంచి యామన్ పల్లి మీదుగా నిమ్మగూడెంకు వెళుతున్న క్రమంలో అదుపుతప్పి కారు బోల్తా కొట్టింది. కొద్ది దూరం వరకు పల్టీలు కొడుతూ కారు తీవ్ర ప్రమాదానికి గురైంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు కీర్తి భాయ్ ప్రమాదంలో మృతి చెందింది. కాగా ఇదే వాహనంలో ప్రయాణిస్తున్న మరో కాంగ్రెస్ పార్టీ నేత జాడి రాజయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.

### విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రచారం నిర్వహించడానికి వెళ్తూ ప్రమాదానికి గురై మృత్యువాత పడిన మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు కీర్తి భాయ్ మృతి పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి , మంథని శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు విచార వ్యక్తం చేశారు. కారు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన మరో సీనియర్ కాంగ్రెస్ నేత, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జాడి రాజయ్యకు మెరుగైన శాస్త్ర చికిత్సలు అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. అలాగే కీర్తిబాయి మృతి పట్ల శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. జాడి రాజయ్య త్వరగా కోలుకునే విధంగా వైద్య చికిత్సలు అందిస్తామని అన్నారు. ఈ సంఘటన పట్ల మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగమల్ల దుర్గయ్య, జడ్పీటీసీ సభ్యురాలు లింగమల్ల శారద లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## బిజెపికి ఓటు వేయండి

# దేశ అభివృద్ధికి తోడ్పడండి



### మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని చేయండి

### వరంగల్ లో ఆరూరి రమేష్ ను గెలిపించండి

### బిజెపి బహిరంగ సభ తొర్రూర్ లో ముఖ్యఅతిథిగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ

తొర్రూర్ మే 9 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినారు. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్లాల్ శర్మ హాజరైనారు దేశం చెందాలంటే ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీని ఉండాలని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పది సంవత్సరాల నుండి ప్రపంచంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందు తున్నా మని,, ఆర్థిక రక్షణ పారిశ్రామి కంగా అభివృద్ధి చెందామని మహిళా సాధికారికత సాధించాలంటే బిజెపికే ఓటు వేయాలని అన్నారు. తెలంగాణలో అత్యధిక సీట్లు గెలవబోతున్నామని. అన్నారు. ఆరూరి రమేష్ ను గెలిపించి వరంగల్ అభివృద్ధికి బాటలు వేయండి. బహిరంగ సభలో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్, అన్నం కొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ లేదా రామ్మోహన్ రెడ్డి, అసెంబ్లీ పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసాల శ్రీమాన్,, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, తొర్రూర్ కౌన్సిలర్ ,శంకర్, తొర్రూర్ నాయకులు పల్లె. కుమార్ ,అలిసిరి .రవిబాబు, కస్తూరి ..పులేందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మంటల్లో పడి రైతు మృతి...!

### మొక్కజొన్న చొప్ప తగలబెడుతుండగా ఘటన

### పాపయ్యపేటలో చోటుచేసుకున్న సంఘటన

చెన్నారావుపేట మే 9 (సూర్య మేజర్ న్యూస్): ప్రమాదవశాత్తు మంటల్లో పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు (72) అనే రైతు తన వ్యవసాయ భూమిలోని మొక్కజొన్న చొప్పను గురువారం తగుల బెట్టాడు. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ప్రకాష్ రావు అనే రైతు మొక్కజొన్నకు మంటలు అంటుకున్నాయి. దీంతో అతను గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవ శాత్తు మంటలు అంటుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య అల్లంనేని లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్



కుమార్ తెలిపారు.

# అక్షయ తృతీయ సందర్భంగా తనిష్క్ జ్యూవెల్లెర్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

### - పాత బంగారం మార్పిడి సౌకర్యం

### తనిష్క్ వరంగల్ ఫ్రాంచైసీ మేనేజింగ్ పార్ట్నర్ యశోద నారాయణరావు

హనుమకొండ టౌన్, మే9, మేజర్ న్యూస్: టాటా వారి ఉత్పాదన అయిన తనిష్క్ జెవెల్లెర్స్ స్టోర్ హనుమకొండ లో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లతో పాటు పాత బంగారం మార్పిడి పై 100 శాతం విలువను పొందే సౌకర్యం ఉందని ఈ ఆఫర్ మరియు సౌకర్యం మే 12 వ తేదీ వరకు మాత్రమే ఉంటుంది అని తనిష్క్ వరంగల్ ఫ్రాంచైసీ మేనేజ్మెంట్ తెలిపారు.అక్షయ తృతీయ నాడు బంగారు ,వజ్రాభరణాలు కొనుగోలు చేయటం శుభ దాయకం అని కస్టమర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది ట్రై సిటీలుగా పేరొందిన వరంగల్, హనుమకొండ, కాజిపేట్ లోనే అతి పెద్ద బంగారు వజ్రాభరణాల స్టోర్ అత్యాధునిక సౌకర్యాలతో విశాలమైన




మల్టీ స్టోరీడ్ భవనంలో ఆహ్లాదకరమైన షాపింగ్ ఎక్స్పీరియన్స్ తో పాటుగా అతిపెద్ద పార్కింగ్ సౌకర్యం గల ఏకైక స్టోర్ తనిష్క్ అని ఫ్రాంచైసీ మేనేజింగ్ పార్ట్నరు యశోద నారాయణ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లు మెచ్చే అత్యద్భుతమైన బంగారు వజ్రాభరణాల శ్రేణి తనిష్క్ నందు అందుబాటులో ఉన్నాయి ప్రత్యేకంగా కాకతీయ కలెక్షన్ లభిస్తున్నాయని అక్షయ తృతీయ నాడు కస్టమర్ల కోసం అహ్లాదకరమైన షాపింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ముందస్తు ప్రీ బుకింగ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్టు వారు అన్నారు .అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 07 గంలనుండే స్టోర్ కస్టమర్ల కోసం తెరిచి ఉంటుందనియు వారు అన్నారు. బంగారు ఆభరణాల మేకింగ్ ఛార్జెస్ పై 20 శాతం వరకు తగ్గింపు వజ్రాభరణాల విలువపై 20 శాతం తగ్గింపు ఉంటుంది అదేవిధంగా పాత బంగారు ఆభరణాల మార్పిడి పై పూర్తి విలువ పొందే సౌలభ్యం తనిష్క్ లో కల్పిస్తుందని వారు తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకొని అక్షయ తృతీయ పర్వదినం రోజు ఎనలేని శుభాలను పొందాలని వారు ఆకాంక్షించారు.

# నా బిడ్డకు రాజకీయ భవిష్యత్తునివ్వండి



స్టేషన్ ఘనపూర్, మే 9,మేజర్ న్యూస్(సూర్య): తన బిడ్డ కడియంకావ్యకు రాజకీయ భవిష్యత్తునివ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో రంగరాయగూడెం, కోమటి గూడెం,అక్కపల్లి గూడెం,సముద్రాల,తానేదార్ పల్లి,విద్వనాథపురం,చంద్రు తండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగులో పిపిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండలేక తానునియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికే కాంగ్రెస్ పార్టీలో చేరానని పేర్కొన్నారు.అందరం కలిసి కట్టుగా మన గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.కాంగ్రెస్ పార్టీ,సీపీఎం,సీపీఐ పార్టీల సునామిలో కల్వకుంట్ల కుటుంబం కొట్టుకు పోయిందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్ తన కుటుంబ ఖాజాన నింపుకున్నాడని ఆరోపించారు.పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆయన కుటుంబ సభ్యులే బాగుపడ్డారని ఆరోపించారు. కమిషన్లకు ఆశపడిలక్ష కోట్ల నిధులు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు,మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యత లేకుండా నిర్మించడం వల్ల పిల్లర్లు కుంగిపోయాయని మండిప డ్డారు. కేసీఆర్ కుటుంబమంతా అవినీతికి పాల్పడ్డారనిస్వయంగా కేసీఆర్ బిడ్డ కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుని తీహార్ జైల్లో ఉందని పేర్కొన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ కు ఓటువేస్తే మురికి కాలువలో వేసినట్లేనని తెలిపారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందనిఅంబేడ్కర్ విగ్రహాలను కూల్చి వేస్తారన్నారు.మాజీ ఎమ్మెల్యే పదవులు పనులు అమ్ముకున్నారని దళిత ఎమ్మెల్యే అయ్యి కూడా దళితబంధులో కమిషన్ తీసుకున్నారని దుయ్యబట్టారు.ఆగస్టు 15లోగ రైతులకు 2లక్షల రుణ మాఫీ, మహిళలకు 2వేల 500 చేయూత అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చెసిన వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు తనకు రాజకీయంగా అండగా నిలిచి కడుపులో పెట్టుకొని ఆదరిస్తున్నారన్నారు.ఖచ్చితంగా నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు.నియోజక వర్గానికి7వేల ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయనిఇందిరమ్మ పథకాలు అమలు చేయాలన్న, మంజూరు ఇవ్వాలన్నా ఇందిరమ్మ కమిటీల ద్వారానే జరుగుతుందన్నారు.కేంద్రంలో

**కావ్యను అధిక మెజారిటీతో గెలిపించండి**

**దళిత బంధులో కమీషన్ తీసుకున్న రాజయ్య**

**మోడీ తెలంగాణకు చేసిందేమిలేదు**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

10ఏళ్ళు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు.ఖాజీ పేటరైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం స్టీల్ ఫ్యాక్టరి, ఒక్క ప్రాజెక్టు ఇవ్వలేదని, మెడికల్ కాలేజి ఇవ్వలేదని పేర్కొన్నారు.మోడీ పాలనలో ముస్లింలకు క్రిస్టియన్లకు,దళితుకకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మోడీపేదల పొట్టగొట్టి అంబానీ, అదాని లాంటి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు.వర్ధన్నపేటలోచెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుంద మన్నారు.అవినీతి పరుడైమభూకబ్జాలకు పాల్పడిన ఆరూరికి వర్ధన్నపేట ప్రజలు బుద్ధి చెప్పినా సరిపోక ఎంపీ గా పోటీ చేయడం హాస్యాస్పదమన్నారు. బీజేపీ ఆగడాలను అడ్డుకోవడం ఒక్క కాంగ్రెస్ కె సాధ్యమన్నారు.తన బిడ్డ కావ్యను మీ బిడ్డగా,చెల్లెగా, అక్కగా, అడపడుచుగా భావించి ఆశీర్వదించాలని ఆమెకు రాజకీయ భవిష్యత్తు ఇవ్వాలని ప్రజలను కోరారు. రానున్న రోజుల్లో సోదరి సింగపురం ఇందిరకు మంచి పదవి వస్తుందని పేర్కొన్నారు.మే 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఇందిర మాట్లాడుతూ బీజేపీ వల్ల దేశానికి ప్రమాదమని మోడీ నిరంకుశ పాలనలో దేశం ఆర్థిక తిరోగతిసాదించిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుందని దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని రాహులు గాంధీని ప్రధానిని చేసుకోవాలన్నా ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమలో మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజు,సీపీఎం గ్రామ కార్యదర్శిగట్ల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య,గాదె చంద్రయ్య, అనుమాల మల్లేశం,జిల్లా నాయకులు బెలిదె వెంకన్న,దైద ఎలిషన్,పల్లె రవీందర్, నెలమంచ అజయ్ రెడ్డి, మందపురం ఎల్లగౌడ్,ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి,పడిశాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్టా రఘుపాల్ రెడ్డి నియామకం



హనుమకొండ టౌన్, మే9, మేజర్ న్యూస్: హనుమ కొండ జిల్లా రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్ట రఘు పాల్ రెడ్డిని నియమించినట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భం గా కట్ట రఘుపాల్ రెడ్డి మా ట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, జిల్లా నాయకులకు తన నియామకం సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా సంఘాలకు ఏడాదికి లక్ష రూపాయలు ఒక వరం

**వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**

**కడియం కావ్యను భారీ మెజార్టీ తో గెలిపించాలి**



పరకాల, మే 09, మేజర్ న్యూస్ : మహిళా సంఘాలకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఒక వరమని , వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టితో గెలిపించాలని బూత్ ఇంచార్జ్ ఒంటేరు రాంమూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు కొలుగూరి రాజేశ్వర్ రావు ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. గురువారం 56 బూత్‌లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు కడియం కావ్య చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మ హిళలతో కలిసి ఇంటిం టా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మ డికొండ లలిత, బొచ్చు కట్టయ్య, రవి, మొగిలి, సదానందం, సంపత్, విజయ్, సంపత్, బొచ్చు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు

వెంకటాపురం నూగూరు మే 9 మేజర్ న్యూస్ సూర్య: మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతి కవిత ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అన్నారువెంకటాపురం మండలంలో ప్రధాన మెయిన్ సెంటర్లో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతి కవితని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెంకటాపురం కేంద్రంలోని వ్యాపరవేతలందరినీ కలిసి ప్రతి షాపుకు వెళ్లి మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత కి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కలుస్తూ కారు గుర్తుకే ఓటు వేసి కవితను గెలిపించాలని కోరుతున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలను ప్రజలకు చెప్పి ఐదు నెలల క్రితం జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను





మరిచిపోయి వాళ్ళ పదవులు కాపాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంని ఎంతో అద్భుతంగా పరిపాలించి 24 గంటల ఉచిత కరెంటు లేక పాటు కరెంటు కూడా పోకుండా ఇచ్చిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని మే నెల ఎండాకాలంలో కూడా చెరువులు నిండుగా ఉండేవని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు లేక నీళ్లు లేక వరి పంటలు ఎండిపోయాయని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయక కళ్ళల్లోనే తడిసి ముద్ద అవుతున్నాయని పండించిన పంటకు 500 బోనస్ ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తారు అని గుర్తు చేశారు ఇటువంటి చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే రాష్ట్రం రావణ రాష్ట్రంలో మారిపోతుందని సూచించారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్నాడు ఇవ్వలేదు రెండు లక్షల రుణమాఫీ అన్నాడు అది ఇవ్వలేదు 15 వేల రైతుబంధు అన్నాడు అది ఇవ్వలేదు కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం అన్నారు అది ఇవ్వకపోగా కళ్యాణ్ లక్ష్మి చెక్కులు బ్యాంకు వెళ్లి



వేసుకుంటే చెక్కులు బోనస్ అవుతున్నాయని ఎద్దేవా చేశారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఎన్నో పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని సిత్తు సిత్తుగా ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మండల అధ్యక్షులు గంప రాంబాబు ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఉద్యమ నాయకుడు సిడేం రవికుమార్, మాజీ సర్పంచులు అట్టం సత్యనారాయణ , పూనేం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి, సూరిబాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివాస్, వేల్పూర్ లక్ష్మీనారాయణ, జాగర శివాజీ యాదవ్, జక్కుల సమ్మయ్య, శాంతమూర్తి యాదవ్, చిట్టెం రవి, గడ్డం వివేక్, ముడుంబా సాయి, మండల మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, కృపావతి, జి నాగేశ్వరరావు, మాంతయ్య, బెగా సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకుర్తి హావేలిలో సురభి 30వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



గీసుగొండ మే9 (మేజర్ న్యూస్ సూర్య ) మండలం లోని ఎలుకుర్తి హావేలిలో భానోదయ నాట్య మండలి సురభి 30 వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఆర్థిక సహాయం తో శ్రీ కృష్ణ లీలలు నాటకంతో ప్రారంభిం చారు. కార్యక్రమంలో ముఖ్య అతిధి గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ డా. శాంతి కృష్ణ ఆచార్య , ఎలుకుర్తి గ్రామ కళాకారులు నాయికోటి బాబురావు దర్శకులు, కందుకూరి అవార్డు గ్రహీత, నంది నాటకాలకు న్యాయ నిర్ణేత శిష్య బృందం ,స్థానిక కళాకారులు పాల్గొన్నారు.నాటక నిర్వహణ రేకందార్ నాగబాబు అధ్యక్షులు భానోదయ నాట్య మండలి.

## ఐఎఫ్ఎస్‌కి ఎంపికైన అజయ్‌ని అభినందించిన అశోక్



చిట్యాల, మే 9 మేజర్ న్యూస్: మండలంలోని గుంటూరుపల్లి కి గ్రామానికి చెందిన మన్నెం వాసు భూలక్ష్మి దంపతుల కుమారుడు మన్నెం అజయ్ కుమార్ ని పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అభినందించారు. బుధవారం వెల్లడైన సివిల్స్ ఫలితాలలో 44వ ర్యాంక్ సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపిక అయిన విషయం తెలిసిందే. గురువారం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ వారి స్వగృహం కి వెళ్లి అజయ్ కుమార్ కు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా గాజర్ల అశోక్ మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో ఐఎఎస్ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సిబ్బంది సమయానికి చేరుకోవాలి




### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 09, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఉదయం 6:00 వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నార. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని గురువారం సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ విధులు నిర్వహించు సెక్టార్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సెక్టార్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12 వ తేదీన ఎన్నికల విధులలో ఉన్న పి.ఓ లు , ఏ.పి.ఓలు, ఓ.పి.ఓలు ఇతర సిబ్బంది ఉదయం 6 గంటల వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధలు నిర్వహణకు 1268 మంది ఉద్యోగులలో పాటు అదనంగా 20 శాతం మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. 317 పోలింగ్ కేంద్రాలకు గాను 395 పోలింగ్ సిబ్బంది బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పిఓలకు మాత్రమే ఈవీఎం మెషిన్లను అప్పగించాలని ఏపీఓలకు ఇతర వ్యక్తులకు ఈ వి ఎం లు ఇవ్వొద్దని, ఈవీఎంలు అప్పగించిన తర్వాత తప్పకుండా ధ్రువీకరిస్తూ సంతకం తీసుకోవాలని,ప్రతి పోలింగ్ కేంద్రానికి కమిషన్ లో కేటాయించిన మూడు బాలేట్ యూనిట్లు,ఒక సి.యు, ఒక వివి ప్యాట్ ను అందజేస్తారని అన్నారు.

ఎన్నికల సిబ్బందిని తరలించడానికి 90 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి వాహనానికి జి పిఆర్ ఏర్పాటు చేయాలన్నారు. మే 11వ తేది సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల వద్ద పాటించవలసిన నియమాల గురించి డెమో ఏర్పాటు చేయడం జరుగుతుందని మెటీరియల్ పంపిణీ, రిసిప్షన్ కేంద్రాల సెక్టార్ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ఆర్డిఓ మంగీలాల్, సెక్టార్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పై కమీషనర్‌కు నిర్లక్ష్యవైఖరి ఎందుకు

### టీఎస్ యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్




స్టేషన్ ఘనపూర్, మే 9,మేజర్ న్యూస్(సూర్య):టెట్ పై కమిషనర్ నిర్లక్ష్య వైఖరి ఎందుకని ఎన్సీటిఈ వివరణను వెల్లడించని కమీషనర్ పై చర్య తీసుకోవాలనిటీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు.గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో మండలాధ్యక్షుడు గజ్జెల్లి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ, ఏప్రిల్ 8న ఎన్సీటిఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులు అందరూ టెట్ కు అప్లై చేసుకునే విధంగా చేసిన పాఠశాల విద్యా కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్సీటిఈ నిబంధనలు పాటించాలని గత సెప్టెంబర్ 29 న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగాఅన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారని మండిపడ్డారు. ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్సీటిఈ నుండి వివరణ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించిన మీదట ఫిబ్రవరి 14 న విద్యాశాఖ కమీషనర్ ఎన్సీటిఈ కి వివరణ కోరుతూ లేఖ వ్రాశారని పేర్కొన్నారు.ఆ విషయం కూడా సమగ్రంగా వ్రాయలేదని సందేహాలున్న అన్ని అంశాలనూ అందులో పేర్కొనలేదన్నారు. మార్చిలో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సందర్భంగా ఇన్ సర్వీసు టీచర్లు టెట్ కు దరఖాస్తు చేయాలా లేదా? చేస్తే ఏ ఏ కేటగిరీ టీచర్లు చేయాలి అనే మీమాంసతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. టెట్ కు దరఖాస్తు గడువు ఏప్రిల్ 10 వ తేదీ కావడంతో ఈ లోగా వివరణ ఉత్తర్వులు రాకపోవటం చేత టెట్ గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరిన మీదట గడువును ఏప్రిల్ 20 వరకు పొడిగించారని తెలిపారు.ఎటువంటి వివరణ రాకపోవడంతో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు టెట్ కు దరఖాస్తు చేశారన్నారు.ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదని, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే పదోన్నతులకు టెట్ అవసరమని ఏప్రిల్ 8 నే ఎన్సీటిఈ స్పష్టం చేసిందన్నారు.అదేరోజు ఎన్సీటిఈ అండర్ సెక్రటరీ రవీంద్ర సింగ్ కమీషనర్ శ్రీదేవసేన పేరిట లేఖను మెయిల్ ద్వారా పంపారని ఎన్సీటిఈ సభ్య కార్యదర్శి స్పష్టంగా తెలిపారని పేర్కొన్నారు. అయితే ఉపాధ్యాయ సంఘాలు పదే పదే అడిగినప్పటికీ క్లారిఫికేషన్ రాలేదని బుకాయించారని బాధను వ్యక్త పరిచారు. కనీసం క్లారిఫికేషన్ వ్రాసిన లేఖను ఇవ్వమంటే కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్తున్నాం అని చెప్పినప్పటికీ లేఖ ఇవ్వలేదన్నారు.ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యుయస్పిసి, జాక్టో ప్రతినిధులు ఈ నెల 3న ఎన్సీటిఈ మెంబర్ సెక్రటరీతో సమావేశమైన సమయంలో కమీషనర్ వ్రాసిన లేఖ విషయం ప్రస్తావించగా ఏప్రిల్ 8 న నే క్లారిఫికేషన్ ఇచ్చామంటూ కాపీని అందజేయడంతో తాము విస్తుపోవడం జరిగిందన్నారు. ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ పై ఆయన మండిపడ్డారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే పదోన్నతులు చేపట్టాలని జయప్రకాశ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్. తోట వెంకటేశ్వర్లు.మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నీలకంఠం.జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్,పిట్టల మహేందర్,వంగ నాగరాజు పాల్గొన్నారు.